క్లుప్తంగా

సమతా సేవాదళ్ విమర్శలు దుర్మార్గం

తిరుపతి కల్చరల్: బడుగు, బలహీన వర్గాల పక్ష పాతిగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై సమతా సేవాదళ్ నేతలు దుర్మార్గపు ఆలోచనలతో నిందారోపణలు చేయడం దారుణమని వైఎస్ఆర్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు మధు మండిపడ్డారు. మంగళవారం ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమతా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వరరావు మాట్లాడుతూ సీఎం జగన్ దళితులను దగా చేశారని అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరమన్నారు. నవరత్నాలతోపాటు అనేక సంక్షేమ పథకాలను బడుగు బలహీనవర్గాలకు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సమతా సేవాదళ్ నేతగా దళిత వర్గానికి ఏం మేలు చేశావని ప్రశ్నించారు. మేలు చేసిన సీఎం జగన్‌ను విమర్శించి తద్వారా లబ్ధి పొందాలని చూస్తే యావత్ దళిత జాతి సహించదని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ నిబంధలకు భిన్నంగా ప్రశాంతమైన ఎన్నికల ప్రచారంలో విధ్వంసకరంగా వ్యవహరిస్తున్న వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకొని ప్రశాంత వాతావరణలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాగేంద్ర, నాని పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన నృత్యోత్సవం



తిరుపతి కల్చరల్: శ్రీకృష్ణ నటనాలయం కూచిపూడి కళాక్షేత్రం ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన నృత్యోత్సవం మంగళవారంతో ముగిసింది. ఇందులో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు 200 మంది కళాకారులు హాజరై నృత్య ప్రదర్శనలు చేసి సభికులను అలరింపజేశారు. 200 మందికి నృత్య, సంగీత, ఉగాది ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు కొండా రవి, నృత్యాచార్యులు, కళాకారులు పాల్గొన్నారు.

ఓటమి భయంతో దుష్ప్రచారం

తిరుపతి కల్చరల్: రాజకీయ స్వార్థం కోసం వలస వచ్చిన కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు రానున్న ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిపై దుష్ప్రచారానికి పాల్పడుతున్నారని వైఎస్ఆర్ సీపీ నేత, బలిజ జేఏసీ కన్వీనర్ నీలం బాలాజీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత రెండు రోజులుగా భూమనపై కూటమి నేతలు చేస్తున్న సిగ్గుమాలిన నిందారోపణలను ఆయన ఖండించారు. గతంలో ఎమ్మెల్యే, రెండు పర్యాయాలు టీటీడీ చైర్మన్‌గా భూమన కరుణాకరరెడ్డి తిరుపతి ప్రజల సంక్షేమానికి నిస్వార్థంతో కృషి చేశారన్నారు. కరోనా విపత్కర పరిస్థితుల్లో టీటీడీ ద్వారా ఉచిత భోజనాలు తిరుపతి ప్రజలకు అందించి, అడుగడుగునా ఆదరించిన ఘనత భూమనదేనన్నారు. నిన్న తిరుమలలో అనుమతి లేకుండా కూటమి నేతలు ప్రచారానికి దిగడం సరికాదన్నారు. గతంలో ఎమ్మెల్యేగా పని చేసిన ఆరణి నిబంధనలకు విరుద్ధంగా వ్యహరించడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమన్నారు. భూమన అభినయ్‌ని భారీ మెజారిటీతో గెలిపించడం ఖాయమని స్పష్టం చేశారు.

జగనన్నతోనే జనరంజక పాలన

- దేశ రాజకీయాలకే ఆదర్శం జగనన్న సంక్షేమ పథకాలు
- ప్రజల ముంగిటకే సంక్షేమ పథకాలు అందించిన మగాడు జగనన్న
- చరిత్రలో నిలిచిపోయేలా తిరుపతి నియోజకవర్గ అభివృద్ధి
- మీ ఓటుతో ఆదరించండి..మీ బిడ్డగా సేవ చేస్తా
- అశేష జనసందోహంతో జోరుగా ఎన్నికల ప్రచారం

తిరుపతి మంగళం: అర్హతే ప్రామాణికంగా ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రంలో ప్రజారంజక పాలన అందించిన ఏకైక నాయకుడు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి అని వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ పేర్కొన్నారు. గత ఐదేళ్లల్లో జగనన్న అందించిన సంక్షేమ పాలన దేశ రాజకీయాలకే ఆదర్శంగా నిలిచిందన్నారు. తిరుపతి 24, 25వ డివిజన్లలో మంగళవారం కార్పొరేటర్ నరసింహాచారి, ఇన్‌చార్జ్ అడ్వొకేట్ చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ వేలాది మందితో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జగనన్నకు జేజేలు పలుకుతూ అభినయ్‌కి హారతులతో స్థానిక ప్రజలు నీరాజనం పలికారు. తిరుపతిలో చిత్తూరు రౌడీమూకలు, కూటమి నేతల అరాచకాలు కళ్లారా చూస్తున్నామని, వారికి ఓటుతో బుద్ధి చెబుతామని స్థానిక ప్రజలంతా ముక్తకంఠంతో చెప్పారు. ఎన్నికల సమయంలోనే చిత్తూరు గూండాలు ఇంతటి ఆగడాలు చేస్తే వీరికి ఓట్లు వేసి గెలిపిస్తే తిరుపతి ఆధ్యాత్మిక నగరాన్ని అరాచక నగరంగా మార్చేస్తారని స్థానిక ప్రజలు మండిపడ్డారు. రానున్న ఎన్నికల్లో మా ఓట్లు అభినయ్‌కే వేస్తామని.. నువ్వే మా ఎమ్మెల్యే అంటూ స్థానిక ప్రజలు తెలిపారు. ఈ సందర్భంగా భూమన అభినయ్ మాట్లాడుతూ దేశంలోనే ఏపీ అగ్రభాగాన కొనసాగాలంటే జగనన్న ప్రభుత్వం తిరిగి రావాలని స్పష్టం చేశారు. సీఎం జగనన్న అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ఇందుకు నిదర్శనమన్నారు. నవరత్నాల పథకాలను ఇంటింటికి అందించేందుకు వలంటీర్ వ్యవస్థను తీసుకువచ్చిన ఆదర్శ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని కొనియాడారు. గత ఎన్నడూ లేనంతగా తిరుపతిని చరిత్రలో నిలిచిపోయేలా అభివృద్ధి చేసి చూపానని సగర్వంగా చెప్పారు. తిరుపతి నగర ప్రజలంతా మెచ్చేలా, నచ్చేలా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దామన్నారు. వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించిన జగనన్నకు తిరుపతి సీటును కానుకగా అందిద్దామని కోరారు. తిరుపతి ఎమ్మెల్యేగా తనను గెలిపిస్తే కనీవినీ ఎరుగని రీతిలో మీ బిడ్డగా మరింత అభివృద్ధి చేస్తానని, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రవాణాశాఖ సభ్యుడు ఎం.సునీల్‌చక్రవర్తి, గంగులమ్మ, శివారెడ్డి, తులసి, లత, మురళి, నాగమణి, దిలీప్, సునీల్‌యాదవ్ పాల్గొన్నారు.



భారీ జన సందోహంతో ఎన్నికల ప్రచారం

అభివృద్ధిపైనే చర్చ

ఆధ్యాత్మిక నగరం తిరుపతిలో రెండేళ్లుగా ఊహించని విధంగా అభివృద్ధి జరిగింది. సుందరీకరణ పనులతోపాటు విశాలమైన కనెక్టివిటీ రోడ్లు వేగంగా నిర్మితమయ్యాయి. డెప్యూటీ మేయర్‌గా భూమన అభినయ్ నగరాన్ని ప్రపంచ స్థాయిలో నిలబెట్టేలా కృషి చేశారు. చేసిన పనులను వివరిస్తూ ఒక కరపత్రిక రూపంలో నగరంలో ఈ ఇంటింటికి ప్రజలకు పంచారు. దీంతో ఎక్కడ చూసినా అభివృద్ధిపైనే చర్చ జరుగుతోంది. నగరంలో కొన్ని హోటల్స్ వద్ద వైఎస్ఆర్ సీపీ కరపత్రాలను ఆసక్తికరంగా చదువుతున్న ప్రజలను ఈ చిత్రాల్లో చూడవచ్చు. - సాక్షి ఫొటోగ్రాఫర్, తిరుపతి





తిరుపతి 24, 25వ డివిజన్లలో ప్రజలకు కరపత్రాలు అందిస్తూ...



ఎన్నికల ప్రచారంలో అభినయ్‌కి హారతులు



అభినయ్‌కి దిష్టి తీయడానికి సిద్ధంగా ఉన్న మహిళలు

అభినయ్‌ని మీ ఇంటి బిడ్డగా ఆదరించండి



33వ డివిజన్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న భూమన మోనీష

- భర్త గెలుపు కోసం భూమన మోనీష విస్తృత ప్రచారం

తిరుపతి మంగళం: తిరుపతిలో పుట్టి మీ కళ్ల ముందు పెరిగిన భూమన అభినయ్‌ని మీ ఇంటి బిడ్డగా భావించి ఆశీర్వదించాలని వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్ సతీమణి భూమన మోనీష కోరారు. తిరుపతి 33వ డివిజన్‌లో కార్పొరేటర్ దూది కుమారి, అధ్యక్షుడు మద్దాలి శేఖర్ ఆధ్వర్యంలో భూమన అభినయ్ గెలుపు కోసం మంగళవారం భూమన మోనీష విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆ వార్డులో వారు ఏ ఇంటికి వెళ్లినా హారతులు పట్టి అపూర్వ స్వాగతం పలికారు. 'తల్లీ మీరు మా ఇంటికి వచ్చి ఇంతగా అడగాల్సిన పని లేదు. తిరుపతిలో అభినయ్ చేసిన అభివృద్ధి, ప్రజలతో మమేకమయ్యే విధానం ఎంతో నచ్చింది. రానున్న ఎన్నికల్లో అభినయ్‌ని తప్ప మరొకరిని ఎమ్మెల్యేగా ఎన్నుకోం' అంటూ స్థానిక ప్రజలు భూమన మోనీషతో చెప్పారు. నిత్యం ప్రజాసేవకే అంకితమై, తిరుపతి అభివృద్ధే లక్ష్యంగా అహర్నిశలు శ్రమిస్తున్న తన భర్తను గెలిపించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో అభినయ్‌ని గెలిపిస్తే తిరుపతిలో మరింత అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. పార్టీ నాయకులు కృష్ణచైతన్యయాదవ్, దూది శివకుమార్, పద్మజ, లవ్లీ వెంకటేష్, విజయలక్ష్మిరాయల్, రాధ, ఉష, కల్పనా, రమణారెడ్డి పాల్గొన్నారు.

అభినయ్ గెలుపు... అభివృద్ధికి తోడ్పాటు





21వ డివిజన్‌లో వైఎస్ఆర్ సీపీ నేతల ప్రచారం, 18వ డివిజన్‌లో ..

తిరుపతి కల్చరల్: వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌ను గెలిపించాలని కోరుతూ మంగళవారం వివిధ డివిజన్లలో జోరుగా ప్రచారం చేపట్టారు. ముస్లిం నేత సయ్యద్ షఫీ అహ్మద్ ఖాద్రి, కార్పొరేటర్ పొన్నాల చంద్ర, విజయభాస్కర్‌రెడ్డి ఆధ్వర్యంలో 21వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం చేపట్టారు. మైనారిటీ నాయకులు ఎస్ఎం బాషా, షేక్ మహ్మద్, షేక్ ఇమాంతుల్లా, సుబ్రమణ్యం, ప్రమీలమ్మ, నిర్మల, కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు. 18వ డివిజన్ కార్పొరేటర్ మోహన్ యాదవ్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ సీపీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా జోరుగా ప్రచారం చేపట్టారు. కంకణాల రమేష్, అమూస్ బాబు, శ్రీను, కొండ బాలాజీ పాల్గొన్నారు.

అభినయ్‌కే మొదలియార్ల సంఘం మద్దతు



మొదలియార్ సంఘం వ్యవస్థాపకుడు వెంకటరమణతో ఆత్మీయ ఆలింగనం

తిరుపతి కల్చరల్: వైఎస్ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌కే తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి సమక్షంలో మొదలియార్ల సంఘం ప్రతినిధులు ప్రకటించారు. మొదలియార్ సంఘం అధ్యక్షుడు వెంకటరమణ ఆధ్వర్యంలో మంగళవారం గాంధీభవన్ ట్రస్ట్ కార్యాలయంలో మొదలియార్ల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొదలియార్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటరమణ మాట్లాడుతూ తిరుపతిని అభివృద్ధి చేసిన ఘనత భూమన అభినయ్‌కే దక్కుతుందన్నారు. టీటీడీ చైర్మన్‌గా, తిరుపతి ఎమ్మెల్యే హోదాలో భూమన కరుణాకరరెడ్డి అనేక మంచి పనులు చేశారని కొనియాడారు. ఇందుకు కృతజ్ఞతగా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో యావత్ మొదలియార్ కుటుంబీకులంతా ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌రెడ్డి, ఎంపీ అభ్యర్థి డాక్టర్ గురుమూర్తికి అండగా నిలిచి తమ ఓట్లు వేసి గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ సీపీ బలోపేతంతో ప్రజా సంక్షేమ సారథి ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డిని శాలువాలతో ఘనంగా సత్కరించి మొదలియార్‌లు తమ అభిమానాన్ని చాటుకున్నారు.



14వ డివిజన్‌లో వైఎస్ఆర్ సీపీ తిరుపతి ఎమ్మెల్యే అభ్యర్థి భూమన అభినయ్‌కు గజమాలతో స్వాగతం పలుకుతున్న డిప్యూటీ మేయర్ ముద్రనారాయణ, డివిజన్ పార్టీ అధ్యక్షుడు అనిల్‌రెడ్డి తదితరులు

క్లుప్తంగా

ఘనంగా ముగిసిన నృత్యోత్సవం



నృత్య ప్రదర్శన

తిరుపతి కల్చరల్: శ్రీకృష్ణ నటనాలయం కూచిపూడి కళాక్షేత్రం ఆధ్వర్యంలో రెండు రోజులుగా నిర్వహించిన నృత్యోత్సవం మంగళవారంతో ముగిసింది. ఇందులో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలకు 200 మంది కళాకారులు హాజరై నృత్య ప్రదర్శనలు చేసి సభికులను అలరింపజేశారు. 200 మందికి నృత్య, సంగీత, ఉగాది ప్రతిభా పురస్కారాలు ప్రదానం చేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకుడు కొండా రవి, నృత్యాచార్యులు, కళాకారులు పాల్గొన్నారు.



నృత్య ప్రదర్శన

సమతా సేవాదళ్ విమర్శలు దుర్మార్గం



మాట్లాడుతున్న వైఎస్‌ఆర్‌సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర నేత మల్లారపు మధు

తిరుపతి కల్చరల్: బడుగు, బలహీన వర్గాల పక్షపాతిగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై సమతా సేవాదళ్ నేతలు దుర్మార్గపు ఆలోచనలతో నిందారోపణలు చేయడం దారుణమని వైఎస్ఆర్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లారపు మధు మండిపడ్డారు. మంగళవారం ఓ ప్రైవేటు హోటల్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. సమతా సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మహేశ్వరరావు మాట్లాడుతూ సీఎం జగన్ దళితులను దగా చేశారని అసత్య ఆరోపణలు చేయడం విడ్డూరమన్నారు. నవరత్నాలతోపాటు అనేక సంక్షేమ పథకాలను బడుగు బలహీనవర్గాలకు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. సమతా సేవాదళ్ నేతగా దళిత వర్గానికి ఏం మేలు చేశావని ప్రశ్నించారు. మేలు చేసిన సీఎం జగన్‌ను విమర్శించి తద్వారా లబ్ధి పొందాలని చూస్తే యావత్ దళిత జాతి సహించదని హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ నిబంధలకు భిన్నంగా ప్రశాంతమైన ఎన్నికల ప్రచారంలో విధ్వంసకరంగా వ్యవహరిస్తున్న వారిపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకొని ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో నాగేంద్ర, నాని పాల్గొన్నారు.

గొర్రెపిల్ల, గొంగడితో సత్కరిస్తున్న యాదవులు



అపూర్వ ఆదరణ

- చెర్లోపల్లి, పుదిపట్లలో మోహిత్‌రెడ్డికి ఘన స్వాగతం
- అడుగడుగునా నీరాజనాలు పలికిన ప్రజలు



ఉత్సాహంగా బైక్ ర్యాలీ

తిరుపతి రూరల్: పుదిపట్ల, చెర్లోపల్లి పంచాయతీల్లో తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డికి అపూర్వ ఆదరణ లభించింది. మంగళవారం తిరుపతి రూరల్ మండలం చెర్లోపల్లి, పుదిపట్ల పంచాయతీలలో మన ఊరికి - మన మోహిత్ కార్యక్రమం నిర్వహించారు. రెండు పంచాయతీలలో ఎన్నికల ప్రచారం అట్టహాసంగా నిర్వహించారు. చెర్లోపల్లి పంచాయతీలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఉర్రూతలూగే ఉత్సాహంతో యువత ర్యాలీలో పాల్గొన్నారు. అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. పుదిపట్ల పంచాయతీలో ప్రతి ఇంటా మహిళలు హారతులు పట్టారు. పూల వర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్నారు. పార్టీ జెండాలు రెపరెప లాడగా జై జగన్ నినాదంతో పార్టీ శ్రేణులు హోరెత్తించారు. ప్రతి ఇంటా వినమ్రంగా నమస్కరిస్తూ.. ఆప్యాయంగా పలకరించారు. ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ప్రజాదరణ పాలనకు మద్దతు తెలియజేయాలని కోరారు. మీ ఇంటి బిడ్డగా మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాను.. మంచి చేసిన వైఎస్ఆర్ సీపీకి ఓటు వేసి ఆశీర్వదించాలని విన్నవించారు. అనంతరం బహిరంగ సమావేశం నిర్వహించారు. చెర్లోపల్లి ఎన్నికల ప్రచారంలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి బోండాలు వేస్తూ ఆకట్టుకున్నారు. పుదిపట్ల పంచాయతీలో 2024 ఎమ్మెల్యే చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అంటూ భారీ గజమాలపై అక్షరాలు ఏర్పాటు చేసిన యువత అభిమానాన్ని చాటుకున్నారు. గుమ్మడికాయలతో దిష్టి తీసేందుకు మహిళలు పోటీ పడ్డారు. ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రజా నాయకుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై ప్రజల్లో ఉన్న విశ్వసనీయతే.. వైఎస్ ఆర్ సీపీని విజయతీరాలకు చేరుస్తుందన్నారు. విద్య, వైద్య, వ్యవసాయ రంగాల్లో సంస్కరణలను కొనసాగించడం.. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి లక్ష్యంగా వైఎస్ ఆర్ సీపీ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

అభివృద్ధే అజెండా

చెర్లోపల్లి, పుదిపట్ల పంచాయతీలలో అభివృద్ధి అజెండాగా రూ.కోట్లు ఖర్చు చేశామన్నారు. చెర్లోపల్లి పంచాయతీలో 89 పనులకు రూ.10.53 కోట్లు వెచ్చించామని వెల్లడించారు. పుదిపట్ల పంచాయతీలో రూ.7.64 కోట్ల నిధులతో 48 అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. సంక్షేమ పథకాల ద్వారా ప్రతి ఇంటా రూ.2 లక్షలు తక్కువ కాకుండా లబ్ధి చేకూరిందన్నారు. సర్పంచ్ సుభాషిణి, శుభగిరినాయుడు, వాసుదేవ నాయుడు, ఎంపీటీసీ హరిత దొరస్వామి, శంకర్ రాయల్, నరేష్, పవన్, శ్రీరాములు, బడి వెంకటేశ్ యాదవ్, గోపి, మహేంద్ర, మురళి, సుబ్రమణ్యం నాయుడు పాల్గొన్నారు.



ఎన్నికల ప్రచారంలో సరదాగా బోండాలు వేస్తూ...



అవ్వతో ఆప్యాయ పలుకులు



వైఎస్సార్ సీపీ రంగుల మాలతో స్వాగతం

మోహిత్‌రెడ్డిని ఆదరించండి

– తిరుచానూరులో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం విజ్ఞప్తి



మోహిత్‌రెడ్డిని గెలిపించాలని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డి ప్రచారం

చంద్రగిరి(తిరుచానూరు): చంద్రగిరి నియోజకవర్గంలో ప్రతి పల్లెను ప్రగతి పథంలో నడిపించారు.. ఇంతకాలం జరిగిన అభివృద్ధి పనులను గుర్తుంచుకుని చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని వచ్చే ఎన్నికల్లో ఆశీర్వదించండి.. మళ్లీ గెలిచాక అభివృద్ధి కొనసాగుతుందని ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం స్పష్టం చేశారు. తిరుచానూరు పంచాయతీ పరిధిలో సర్పంచ్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి సోదరుడు చెవిరెడ్డి హర్షిత్‌రెడ్డితోపాటు ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటా వారికి అపూర్వ స్వాగతం లభించింది. ఎక్కడ నుంచో ఎన్నికలకోసం వచ్చి అద్దె ఇంట్లో ఉంటున్న వారికి కాకుండా మీ ఊరు పక్కన పుట్టిన వ్యక్తి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని, సమస్యలు పరిష్కారం చేసేందుకు వీలుంటుందని చెప్పారు. ఇప్పటి వరకు రాజకీయ పార్టీలకు అతీతంగా చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఇకపై కూడా కొనసాగిస్తామని హామీ ఇచ్చారు. మే 13న జరిగే ఎన్నికల్లో మోహిత్‌రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ సైనికుల్లై పని చేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీపరాశరేశ్వర స్వామి ఆలయ చైర్మన్ శ్రీధర్‌రెడ్డి, ఎంపీటీసీ నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఆశీర్వదించండి

రామచంద్రాపురం: నియోజకవర్గంలోని ప్రతి పల్లెను అభివృద్ధి చేశాం, జగనన్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర్చాం, ఇకపై కూడా ఇలాగే మంచి జరగాలంటే జగనన్నే సీఎం కావాలని, చంద్రగిరిలో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించాలని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి సతీమణి చెవిరెడ్డి లక్ష్మి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మండలంలోని సీకాలేపల్లి పంచాయతీ పరిధిలోని చిట్టత్తూరు హరిజనవాడ, చిట్టత్తూరు, కాలేపల్లి, కాలేపల్లి హరిజనవాడలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకు ప్రతి గడపలోనూ మహిళలు మంగళ హారతులు పట్టారు. గ్రామ శివార్ల నుంచే యువత, మహిళలు ఆమెపై పూల వర్షం కురిపించి, గజమాలతో సత్కరించి అపూర్వ స్వాగతం పలికారు. అడగకనే అన్నీ చేస్తున్న ఎమ్మెల్యే చెవిరెడ్డి కుటుంబం అంటే తమకు అభిమానం ఉందని, గ్రామంలో జరిగిన అభివృద్ధిపై గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. అందరి మంచి కోరుకునే చెవిరెడ్డి బిడ్డను తమ ఇంటి బిడ్డగా ఆదరించి గెలిపిస్తామని గ్రామస్తులు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బ్రహ్మానందరెడ్డి, జడ్పీటీసీ ఢిల్లీరాణి, మాజీ ఎంపీపీ దామోదర్‌రెడ్డి, ఎంపీటీసీలు మంజుల, రాజేష్, లావణ్య, తిరుపతి జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డు చైర్మన్ రఘునాథరెడ్డి, డివిజన్ అధ్యక్షులు చిట్టిబాబు, భాస్కర్‌రెడ్డి, నాయకులు యశ్వంత్, బీకిరెడ్డి, సిద్ధారెడ్డి, ధనుంజయరెడ్డి, లోకనాథరెడ్డి, మొగిలిరెడ్డి, రామిరెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, మురగారెడ్డి, కాయం చిరంజీవిరెడ్డి, భాస్కరయ్య, మోహన్, జ్యోతి పాల్గొన్నారు.



చెవిరెడ్డి లక్ష్మిని గజమాలతో సత్కరిస్తున్న మహిళలు



ఆలయంలో ప్రత్యేక పూజలు



చెవిరెడ్డి లక్ష్మికి మంగళ హారతి పడుతున్న మహిళ

మోహిత్‌ను మీ బిడ్డగా ఆదరించండి

– రామిరెడ్డిపల్లి ప్రచారంలో చెవిరెడ్డి మంజుల



రామిరెడ్డిపల్లిలో సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డితో కలసి ప్రచారం చేస్తున్న చెవిరెడ్డి మంజుల



ఎమ్మెల్యేగా చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిని గెలిపించాలని కోరుతున్న చెవిరెడ్డి మంజుల

చంద్రగిరి: 'చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని మీ బిడ్డగా ఆదరించండి.. వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిపించండి.. మీ అందరికీ అందుబాటులో ఉంటాడు.. గత ఐదేళ్లుగా జరిగిన అభివృద్ధిని యథావిధిగా కొనసాగించడానికి ఒక్క అవకాశం ఇవ్వండి' అంటూ చెవిరెడ్డి మంజుల విజ్ఞప్తి చేశారు. మండల పరిధిలోని రామిరెడ్డిపల్లి పంచాయతీలో మంగళవారం సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో పంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి మంజులకు స్థానికులు అపూర్వ స్వాగతం పలికి ప్రతి ఇంటా హారతి పట్టారు. గత ఐదేళ్లుగా జగనన్న పాలనలో లబ్ధి పొందిన ప్రతి ఒక్కరూ మే 13వ తేదీ జరిగే పోలింగ్‌లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి కృతజ్ఞత చూపించాలని విజ్ఞప్తి చేశారు. చంద్రగిరి ఎమ్మెల్యేగా చెవిరెడ్డి గత పదేళ్లుగా చేసిన మేలును గుర్తు చేస్తూ ఆయన బిడ్డను గెలిపించాలని కోరారు. చంద్రగిరి చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పల్లెల్లో అభివృద్ధి పనులు పూర్తి చేశారన్నారు. ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి యథావిధిగా కొనసాగాలంటే మోహిత్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. మోహిత్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ సర్పంచ్ కొటాల చంద్రశేఖర్‌రెడ్డి సతీమణి, మాజీ సర్పంచ్ పద్మజ, స్థానిక మహిళలు చెవిరెడ్డి మంజులతో కలిసి గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు చేశారు. రామిరెడ్డిపల్లి పంచాయతీ పరిధిలో ఎన్నికల ప్రచారం పండుగ వాతావరణంలో సాగింది. పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి అన్న నినాదాలతో హోరెత్తించారు. ప్రతి ఇంటా హారతి పట్టి అపూర్వ స్వాగతం పలికారు. యువత పెద్ద ఎత్తున హాజరై ప్రచారంలో హడావుడి చేస్తూ ఊపు తెప్పించారు.